# ఘనంగా రంజాన్

- సమాధుల వద్ద పుష్పగుచ్ఛాలుంచి నివాళులు
- రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నర్సాపూర్, మెదక్ ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, రోహిత్‌రావు



శివ్వంపేట చిన్నగొట్టుముక్కలో ఎమ్మెల్యే సునీతారెడ్డి



మెదక్‌లోని ఈద్గా వద్ద ప్రార్థనల్లో ముస్లింలు     ఆలింగనం చేసుకుంటున్న చిన్నారులు

త్యాగానికి ప్రతీకగా రంజాన్ పండగను జరుపుకొంటారు. రంజాన్ పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నెల రోజులు కొనసాగిన ఉపవాస దీక్షలు బుధవారం సాయంత్రం ముగిశాయి. గురువారం ఉదయం ఈద్గా, మసీదుల వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు సందేశాలను వినిపించారు. అనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద ఖవ్వాలీని వినిపించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. -న్యూస్‌నెట్‌వర్క్ మెదక్, ఏప్రిల్ 11



అల్లాదుర్గంలో ప్రవచనాలు బోధిస్తున్న మత పెద్దలు



చేగుంట: నార్సింగిలో జడ్పీటీసీ క్రిష్ణారెడ్డి,మల్లేశంగౌడ్



నిజాంపేటలో ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు



టేక్మాల్‌లో రంజాన్ వేడుకలు



రామాయంపేటలోని ఈద్గావద్ద ఖవ్వాలీ వినిపిస్తున్న మతపెద్దలు



పాపన్నపేట ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు



చిన్నశంకరంపేటలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు

## ఈద్గా, మసీదుల అభివృద్ధికి కృషి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

ఈద్గా, మసీదుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం నర్సాపూర్‌లోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే హాజరై, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు సత్యంగౌడ్, షేక్ హుస్సేన్, సూరారం నర్సింలు, హబీబ్‌ఖాన్, మత పెద్దలు పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్రమైనది



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

నెల రోజుల పాటు ఉపవాసాలు పాటించే రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది. రంజాన్‌లో రోజా ఉండడంతో సమాజంపై ప్రేమ, గౌరవం కలుగుతాయి. రంజాన్ మాసం పవిత్రత, ఐక్యత, త్యాగానికి చిహ్నం. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుంది. - మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

## వనదుర్గ సన్నిధిలో కలెక్టర్ దంపతులు



దుర్గామాతను దర్శించుకున్న మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు

పాపన్నపేట, ఏప్రిల్ 11: ఏడుపాయల వన దుర్గా భవానీ మాతను కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం వారు వనదుర్గా భవానీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి సత్కరించి, ప్రసాదం అందజేశారు. వీరి వెంట మెదక్ ఆర్డీవో రమాదేవి, పాపన్నపేట తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు తదితరులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రచార రథం ప్రారంభం



బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వెల్దుర్తి, ఏప్రిల్ 11: మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, వెల్దుర్తి ఎంపీటీసీ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తిలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కేసీఆర్ గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలెన్నో ఇచ్చి మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి, వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు గంగధార్, నాయకులు అశోక్‌గౌడ్, నర్సింలు, రాములు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నుజ్జునుజ్జైన కారు, ఇన్‌సెట్‌లో సురేశ్

తూప్రాన్, ఏప్రిల్ 11: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని దెగ్లూర్ మండలం హవర్గా గ్రామానికి చెందిన బరసంవార్ సురేశ్(45) తన భార్య అయిలాబాయి, పిల్లలతో కలిసి సుచిత్రలో నివాసముంటున్నాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున పని నిమిత్తం సురేశ్ సొంతూరుకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. నాందేడ్ వైపు వెళ్తున్న కిరాయి కారులో బయలుదేరాడు. కామారెడ్డి జిల్లా పోశన్‌పేట్‌కు చెందిన కారు డ్రైవర్ అనిల్‌కుమార్ అతివేగంగా కారు నడిపి, తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఆగి ఉన్న కంటైనర్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ఘటనలో సురేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ అనిల్ కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం మేడ్చల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అజాగ్రత్తగా కారు నడిపి తన భర్త మృతికి కారణమైన డ్రైవర్ అనిల్ కుమార్‌పై చర్య తీసుకోవాలని మృతుడి భార్య అయిలాబాయి తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

## ఘనంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం



పెద్దమ్మ ఆలయం వద్ద హోమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం సభ్యులు

నిజాంపేట, ఏప్రిల్ 11: నిజాంపేటలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం ఆలయంలో మంటపారాధన, అవాహిత దేవతా హోమాలు, మూల విగ్రహ హోమాలు, పోచమ్మ బోనాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాబు, సభ్యులు స్వామి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11: బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని అంబాజిపేట గ్రామానికి చెందిన సాన రామచంద్రం ఇటీవల మృతి చెందాడు. గురువారం ఆయన కుటుంబ సభ్యులు దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరై రామచంద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండి ముందుకు సాగాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చారు. ఆమె వెంట మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు సింగిల్‌విండో చైర్మన్లు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కోలపల్లి చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం



పెద్దశంకరంపేట కోలపల్లి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు

పెద్దశంకరంపేట, ఏప్రిల్11: మండలంలోని కోలపల్లి టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారు. దెగులూర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న బొలేరా వాహనంలో తనిఖీ చేయగా, ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును గుర్తించి, వాటిని జప్తు చేసి, సంగారెడ్డి గ్రీవెన్స్‌కు తరలించినట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

నర్సాపూర్, ఏప్రిల్ 11: నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, ఇన్‌చార్జి రాజిరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.

# బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



మెదక్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు



నర్సాపూర్:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్



మెదక్ మున్సిపాలిటీ: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

- జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయం
- మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు
- ఘనంగా నివాళులర్పించిన బీసీ, దళితబహుజన సంఘాల నాయకులు

**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి,** అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుబడిన జ్యోతిరావు పూలే అని, ఆయన సేవలు చిరస్మరణీయమని, మహిళలు చదువుల్లో పురుషులతో దీటుగా రాణిస్తున్నారంటే ఆయన కృషి ఫలితమేనని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. గురువారం పూలే జయంతిని పురస్కరించుకుని మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ధ్యాన్‌చందర్ చౌరస్తాలోని పూలే విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగరామ్ నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ నివాళులర్పించారు. పూలే సేవలను ఎవరూ మరువద్దని పూలే సంఘం జిల్లా అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని అన్నారు. పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు.



నిజాంపేటలో దళిత సంఘం నాయకుల నివాళి



రామాయంపేటలో దళిత బహుజన సంఘాల నివాళి



చేగుంట మండల విద్యా వనరుల కేంద్రంలో ..

## యువకుడి అదృశ్యం



మహ్మద్ ఫయాజ్

తూప్రాన్, ఏప్రిల్ 11: డబ్బుల కోసం ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. తూప్రాన్‌కు చెందిన మహ్మద్ ఫయాజ్ పాన్ డబ్బా పెట్టుకుని జీవిస్తున్నాడు. తమ వద్ద పనిచేసే వారికి డబ్బులు ఎందుకు ఇవ్వలేదని ఫయాజ్‌ను తండ్రి గౌస్ మందలించాడు. బుధవారం కొంపల్లికి వెళ్లి ఆ డబ్బులు తీసుకొస్తానని చెప్పి బుల్లెట్‌పై వెళ్లాడు. ఇప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఫయాజ్ సెల్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. ఫయాజ్ ఇంట్లో నుంచి బయలుదేరేటప్పుడు గోల్డ్ కలర్ షర్ట్, బ్లూకలర్ జీన్స్ ధరించి ఉన్నాడని ఫయాజ్ తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దు



దామరచెర్వు బైపాస్ వద్ద ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

రామాయంపేట, ఏప్రిల్ 11: రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి, ప్రమాదాలకు కారకులు కావద్దని రామాయంపేట ఎస్సై రంజిత్ తెలిపారు. గురువారం రామాయంపేట జాతీయ రహదారి దామరచెరువు బైపాస్ రోడ్డులో ధాన్యం ఆరబోసిన రైతుకు ఎస్సై రంజిత్ అవగాహన కల్పించారు. వెంటనే అక్కడి నుంచి తొలిగించాలని సూచించారు.

## అలరించిన కుస్తీ పోటీలు



బుజ్రాన్‌పల్లి కుస్తీ పోటీలు ఆడుతున్న వస్తాదులు

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 11: మండలంలోని బుజ్రాన్‌పల్లి గ్రామంలో మూడు రోజుల పాటు పద్మావతి, లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో ఘనంగా ముగిశాయి. గురువారం ఆలయం వద్ద కుస్తీపోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. చిన్నా, పెద్ద వస్తాదులు కుస్తీల్లో పాల్గొని, తమ ప్రతిభ చాటారు. పోటీల్లో ఆయా గ్రామాల నుంచి 50 మంది యువకులు పాల్గొన్నారు. పెద్దశంకరంపేట, నారాయణఖేడ్, టేక్మాల్, కంగ్టి, కల్హేర్, నిజామాబాద్ జిల్లా పిట్లం, బిచ్‌కుంద, నిజాంసాగర్, జూకల్ మహారాష్ట్ర నుంచి ఉద్గిర్ గ్రామానికి చెందిన వారు పాల్గొన్నారు. గెలిచిన వారికి ఆలయ కమిటీ రూ.1500 నగదు బహుమతి అందజేశారు. మాణిక్‌ప్రభు ఈయం వద్ద అన్నదానం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చేగుంట, ఏప్రిల్ 11: చేగుంటకు చెందిన కర్రె బాలయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబానికి చేగుంట వనిత, వాసవీ క్లబ్ అధ్యక్షులు సంధ్యారాణి తపరంజ్యోతి, ఎంపీటీసీ వెంకటలక్ష్మీ రఘురాములు గురువారం 50 కిలోల బియ్యం, రూ.5వేలు అందజేశారు.



స్వామివారి కల్యాణాన్ని జరిపిస్తున్న భక్తులు

## ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణమహోత్సవం

చిన్నశంకరంపేట,ఏప్రిల్11: మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో గురువారం శ్రీ వేంకటేశ్వస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని జరిపించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులు స్వామి వారికి ఒడిబియ్యాన్ని సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## కాళికాదేవి ఆలయంలో విశ్వకర్మల పూజలు



కాళికాదేవికి శాల కార్యక్రమం నిర్వహిస్తున్న విశ్వకర్మ మండల అధ్యక్షుడు వడ్ల ప్రభాకర్, సభ్యులు

చిలిపిచెడ్, ఏప్రిల్ 11: కొల్చారం మండల కేంద్రంలో విశ్వకర్మల ఆధ్వర్యంలో కాళికాదేవి ఆలయంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉగాది అమావాస్యను పురస్కరించుకుని విశ్వకర్మలు వారి పనిముట్లు ఆలయంలో ఉంచి నాలుగు రోజులు పూజలు చేయడం ఆచారం. దాని ప్రకారం గురువారం అమ్మవారి శాల కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా విశ్వకర్మ మండల అధ్యక్షుడు వడ్ల ప్రభాకర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం వర్షాలు కురువాలని, కులవృతులకు పూర్వ వైభవం రావాలని కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కమ్మరి శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు బ్రహ్మచారి, దశరథం, కృష్ణమూర్తి, వడ్ల శివకుమార్ చారి, బ్రహ్మం నాయకులు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

PLOT FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్, SBI దగ్గర, 161 చ||గ|| ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630 / 9989554915.
NT-113

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.